# మనం నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 7 | జూన్ | 2023 | పేజీలు : 6




## శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి: డీఎస్పీ నాగేశ్వర్ రావు

**......డీఎస్పీని కలిసిన మేతరి ఏసు**



**చింతపల్లి జూన్ 6(మనం న్యూస్):** చింతపల్లి మండలం తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన మేతరి ఏసు(ఎఫ్ఆర్‌సీ ఛైర్మన్) దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్ రావును మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. డీఎస్పీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసు మాట్లాడుతూ... .శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, అవంఛానీయ ఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ చేస్తున్న కృషి ఆమోఘమన్నారు. త్వరలో ఉన్నతపదవి చేపడుతున్న డీఎస్పీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఆయన్ను కలిసిన వారిలో కొరపాక యాదయ్య మల్లేష్, గూటం మహేష్, పరమేష్ పాల్గొన్నారు.

# దేశం గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రం అఖండ విజయాలు

### రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు



**భువనగిరి, జూన్ 6 (మనం న్యూస్)ః** ముఖ్యమంత్రి నాయకత్వంలో పరిశ్రమల రంగం పరిగెడుతున్నదని, భారతదేశం గర్వపడే విధంగా తెలంగాణ రాష్ట్రం అఖండ విజయాలు సాధిస్తున్నదని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్, అర్బన్ డెవలప్మెంట్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాడు పారిశ్రామిక ప్రగతి ఉత్సవ కార్యక్రమం దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దండు మల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో 150 కోట్లతో 106 ఎకరాలలో నిర్మించే టాయ్ పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ సెంటర్లకు, 51 నూతన పరిశ్రమలకు ప్రారంభోత్సవం చేశారు. పారిశ్రామికవాడలో రూపొందించబడిన ఉత్పత్తుల ఎగ్జిబిషన్ స్టాల్స్ మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్న ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం 10 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న ఈ సందర్భంగా పరిశ్రమలు, విద్యా, వైద్యం, తాగునీరు, సాగునీరు, పర్యావరణం, పచ్చదనం, సంక్షేమాభివృద్ధి రంగాలలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే అగ్ర భాగాన ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్యత అభివృద్ధి జరుగుతున్నదని, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ప్రత్యేకంగా ఆవిష్కరించబడిందని, 75 సంవత్సరాలలో ఏ రాష్ట్రంలో కూడా జరగని ఆసక్తికరమైన పనులు తెలంగాణలో జరుగుతున్నాయని, సెంటర్ ఫర్ సైన్స్ సంస్థ కొన్ని ప్రాతిపదికలపై తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందని తన నివేదికలో పేర్కొందని అన్నారు. బిజినెస్ ర్యాంకింగ్ లో పరిశ్రమలకు సంబంధించిన సత్వర అనుమతులు ఇస్తున్నామని తెలిపారు. టీఎస్ ఐపాస్ విధానం ద్వారా మొదటి రోజే పరిశ్రమలకు సంబంధించిన పనులు మొదలు పెట్టవచ్చని, స్వీయ ధ్రువీకరణ ద్వారా అనుమతిస్తామని చెప్పారు. 15 రోజులలో అనుమతులు ఇవ్వకపోతే 16వ రోజు నుండి రోజుకు 1000 రూపాయలు చొప్పున జరిమానా విధించుకోవడం జరుగుతుందని తెలిపారు. అమెరికాలో కూడా ఇలాంటి పాలసీ లేదని అమెరికన్ పారిశ్రామికవేత్తలు తనతో అన్నట్లు తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పారిశ్రామిక విధానాన్ని పాటిస్తున్నామని తెలిపారు. పర్యావరణం సంబంధించి 240 కోట్ల మొక్కలు నాటామని, 5 లక్షల 13 వేల ఎకరాల కొత్త అడవి ఏర్పడిందని, 7.7 శాతం అడవి పెరిగిందని, ఇది ముఖ్యమంత్రి ఘనతేనని, పర్యావరణం పట్ల ఆయనకున్న ముందు చూపే దీనికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ జనాభా మూడు శాతం ఉన్నా కూడా జాతీయ పంచాయతీ అవార్డులలో మాత్రం 30 శాతం సాధించి పల్లె ప్రగతి ద్వారా గ్రామ సీమలను అభివృద్ధి పరచామని అన్నారు. అలాగే పట్టణ ప్రగతిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు కూడా తెలంగాణ సొంతం చేసుకున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా జరుగుతున్నాయని, పెన్షన్ దారులు, పారిశ్రామికవేత్తలు సమాంతరంగా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈరోజు తెలంగాణనే దేశానికి పాఠాలు నేర్పుతున్నదని, రజినీకాంత్ హైదరాబాదును చూస్తే న్యూయార్క్ లాగా ఉందని ప్రశంసించడమే ఇందుకు కారణమని అన్నారు. పక్కనే ఉన్న గుజరాత్ లో పవర్ హాలిడే ఉందని అన్నారు. మనం 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఏర్పాటు చేసి పర్యావరణహితం కోసం పాటుపడుతున్నామని, గ్రీన్ బడ్జెట్ చట్టంలో ప్రతిపాదించామని అన్నారు. గత 66 ఏళ్లలో జరిగిన పని ఈ తొమ్మిదేళ్లలోనే ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణలో జరిగిందని, అమెరికా ఇంజనీర్లు సైతం కాళేశ్వరం ప్రాజెక్టుపై అభినందించడం జరిగిందని అన్నారు. 1850 ఎకరాల దండు మల్కాపురం పారిశ్రామిక సమూహంలో త్రాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. వ్యవసాయ, ఐటి ఉత్పత్తులలో ముందున్నామని అన్నారు. 68 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నుండి ఈరోజు మూడున్నర కోట్ల మెట్రిక్ వరి ధాన్యం పండించే స్థితికి ఎదిగామని, ఇది అతి పెద్ద విజయమని అన్నారు. తెలంగాణ రాకముందు ఎలా ఉందో వచ్చాక ఎలా ఉందో ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో పరిశీలించి ఆలోచించాలని, ఏ రంగంలో కూడా తెలంగాణ తీసిపోదని ఈ సందర్భంగా అన్నారు. భారతదేశం గర్వపడే విధంగా అఖండ విజయం తెలంగాణ సాధించిందని అన్నారు. మునుగోడు, చౌటుప్పల్ పరిసర ప్రాంతాల స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు, దండు మల్కాపూర్ పారిశ్రామిక పార్క్ లో ఏర్పాటు చేసిన స్కిల్ బిల్డింగ్ సెంటర్ లో యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తామని తెలియజేస్తూ ప్రభుత్వం అందించే రాయితీలను అందిపుచ్చుకొని పరిశ్రమలు ఎదగాలని, ఉపాధి అవకాశాలు పెంచాలని, తద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నరసింహారెడ్డి, కోటిరెడ్డి, శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పైళ్ళ శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, చిరుమర్తి లింగయ్య, రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేశ్ రంజన్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, టీఎస్ ఐఐసీ ఛైర్మన్ బాలమల్లు, రాష్ట్ర గీత కార్మిక సొసైటీ ఛైర్మన్ పల్లె రవికుమార్, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, ట్రై కార్ ఛైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, టీఐఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సుధీర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పారిశ్రామిక, చేనేత రంగాలకు చెందిన వారికి ఈ సందర్భంగా అవార్డులను బహుకరించారు.

## సాగర్‌లో వరుస దొంగతనాలు

**– క్లూస్ టీంకు సైతం చిక్కని ఆనవాళ్లు**



**నాగార్జున సాగర్, జూన్ 6(మనం న్యూస్) ః** నాగార్జునసాగర్ హిల్ కాలనీ డౌన్ పార్క్ లో గల ముత్యాలమ్మ ఆలయంలో గత రాత్రి చోరీ జరిగింది.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీం సహాయంతో ఆలయ ప్రాంగణం మొత్తం వెతికారు. అమ్మవారి ఆభరణాలు సహా హుండీ లో డబ్బు కలిపి సుమారు రూ.5 లక్షల విలువగల సొమ్ము చోరీకి గురైనట్లు అంచనాకు వచ్చిన అలయకమిటి. ఈ మధ్యకాలంలో వరుసగా మూడోసారి సాగర్ ప్రాంతంలో ఆలయాల్లో చోరీలు జరిగినట్టు సమాచారం. గతంలో క్లూస్ టీం తో వచ్చి దర్యాప్తు చేసినా ఎటువంటి ప్రయోజనం లేదనీ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి దొంగతనాలు నిలువరించగలరని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## గ్రూప్ 1 పరీక్ష సజావుగా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించవద్దు
- పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి ●జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి



**నల్లగొండ, జూన్ 6 (మనం ప్రతినిధి) ః** ఈ నెల 11న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1 ప్రిలిమినరి పరీక్ష జిల్లాలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణా రెడ్డి ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో టి.ఎస్.పి.ఎస్.డి గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా నిర్వహణ ఏర్పాట్లపై లైజన్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదిన ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో వికలాంగుల కొరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని, స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి తిరిగి పరీక్షా కేంద్రం నుండి స్ట్రాంగ్ రూంకు ఎగ్జామ్ మెటిరియల్ తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 51 కేంద్రాల్లో 16095 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని లైట్లు, ఫ్యాన్లు, త్రాగునీరు, టాయిలెట్స్ ఉండాలని సూచించారు. లైజన్ అధికారులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్ లతో కలిసి పర్యటించి,చెక్ లిస్ట్ ప్రకారం పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు పరిశీలించాలని అన్నారు.పరీక్ష సమయానికి ఉదయం 10.15 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో 10.15 తరువాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరాదని ఆదేశించారు.పరీక్ష కేంద్రాలకు చెప్పులు ధరించి రావాలని, షూస్ వేసుకు రావద్దని తెలిపారు.అభ్యర్థులు హల్ టికెట్ తో పాటు ఎదైన ఒరిజినల్ గుర్తింపు కార్డును పాన్ కార్డు మినహ వెంటతీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, లైసన్ అధికారులు,సంబంధిత అధికారుల పాల్గోన్నారు.

## మాల్(గొడుకొండ్ల) మండల కేంద్రంగా ప్రకటించాలి: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూరె లక్ష్మణ్



**చింతపల్లి జూన్ 5(మనం న్యూస్):** వీ.టి. నగర్(మాల్)ను మండల కేంద్రంగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూరె లక్ష్మణ్ డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని వెంకటేశ్వరనగర్(మాల్)లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. చింతపల్లి మండల కేంద్రానికి వెళ్లాలంటే రోజు సమయం పడుతుందని.అధికారులు స్పందించి అన్నీ వసతులున్న వీ.టి.నగర్(మాల్ను మండల కేంద్రంగా ఆమోదించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉధ్యమాల ఫలితంగా సీఎం కేసీఆర్ ప్రభుత్వం స్పందించి ఇటీవల్ల ఘట్టుప్పల్ ను మండల కేంద్రంగా ఆమోదించారని అభిప్రాయం వ్యక్తం చేశారు.పార్టీలకతీతంగా అందరూ పాల్గొని వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వెంకటేశ్వరనగర్(మాల్)ను మండల కేంద్రం ప్రకంటించే వరకు ఆందోళన చేపట్టేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకులు కొండూరి పవన్ కుమార్, మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, జగదీష్, మద్దెల కృష్ణగౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు జెటావత్ హరిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ విరమళ్ల శ్రీనివాస్, ముడిగ మల్లేష్, కడారి జంగయ్య, శంకర్, పడకంటి శివ, బాదేపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎండి.అన్వర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి: ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చింతపల్లి జూన్ 5(మనం న్యూస్):** సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలోనిశ్రీ లింగమాతుల స్వామి, పెద్దమ్మతల్లి వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.....సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయంలో ఆలయాల్లోపండుగ వాతారణం నింపేందుకు ఆయన చేస్తున్న కృషి ఆమోఘమన్నారు. గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలునిర్వహించడం ద్వారా బంధుత్వం పెరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాల్వతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, సర్పంచు ఫోరం మండలాధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కొండల్ నాయక్, ఉజ్జిని నరసింహారావు, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, తదిరులు పాల్గొన్నారు.

## బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్



**సూర్యాపేట టౌన్ జూన్ 06 మనం న్యూస్ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సెంటర్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో నవత ట్రాన్స్ పోర్టు సమీపంలోగల అంగన్‌వాడీ కేంద్రంలో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ముఖ్యమంత్రికేసిఆర్ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సారథ్యంలో అంగన్‌వాడి సెంటర్‌లను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 4 సంవత్సరాల లోపు చిన్నారులకు సెంటర్లో పౌష్టికాహారం అందజేయడంతో పాటు వారి ఎదుగుదలకు తోడ్పడుతున్నారని, గర్భిణి స్త్రీలకు బాలింతలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నందున దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, అంగన్‌వాడీ టీచర్లు మల్లేశ్వరి, త్రివేణి, సంగీత, సంధ్య, ఉమామహేశ్వరీ, పద్మ, మనస్విని, జ్యోతి, హేమలత, బిక్షం, కళ్యాణ్, చిన్నారులు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలిపురంలో బడిబాట

**తిరుమలగిరి, జూన్ 06 మనం న్యూస్ః**

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల పరిధిలోని మాలిపురం ఎంపియుపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు మంగళవారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతు విద్యార్థులను బడిలో చేర్పించాలని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య, యూనిఫాం, మద్యాహ్న భోజన వసతితోపాటు, ఉచిత పాఠ్యపుస్తకాలను అందిస్తున్నామని, అనుభజ్ఞులైన ఉపాధ్యాయులచే గుణాత్మకమైన విద్యాభోధన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, అంజయ్య, ఆనందభాస్కర్, నరేష్, భాస్కర్‌రావు, అంగన్‌వాడి కార్యకర్త చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.




## చింతపల్లి ఎస్సైగా సతీష్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**చింతపల్లి జూన్ 5 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా చింతపల్లి ఎస్సైగా సతీష్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై బాలకృష్ణ బాదిలీగా జిల్లాకు వెళ్లారు. ఈ మేరకు సతీష్ రెడ్డి మాట్లాడుతూ...సమాజంలోని ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటూ.... శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు.గ్రామాల్లో అవినీతి అక్రమాలకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

## గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన-అక్షరాభ్యాసం

**...ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విన్నూతన కార్యక్రమాలు**



**చింతపల్లి జూన్ 5(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలోని బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలోఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం- అన్నప్రాశన కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ... ..కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, గర్భణీలకు, బాలింతలకు పోషకపదర్థాలు అందించాలన్నారు. చిన్నారులకు క్రమశిక్షణతో పాటు ఆట-పాటలతో పాటు బొమ్మలతో కల్గిన విద్యాబోధన చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద, రజీత, రాణీ, పద్మ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి



**తిరుమలగిరి జూన్ 06 మనం న్యూస్ః** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుడు కందురి లక్ష్మయ్య జన్మదిన సందర్భంగా అందించిన మజ్జిగను మండలంలోని తెలంగాణ చౌరస్తాలో మంగళవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పలువురు స్నేహితులు శుభకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిని పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జలగం రాంచందర్ గౌడ్, కార్యదర్శి ఐత శ్రీనివాస్, కోశాధికారి డా. సురేష్‌కుమార్, సభ్యుడు సూర్యం, ఇమ్మడి వెంకటేశ్వర్లు, రమేష్, సుందర్, గిరి, విష్ణునాయక్ పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**.....హైవేపై స్కూటీని ఢీకొట్టిన ఘోర ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం**

చింతపల్లి జూన్ 5(మనం న్యూస్): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకొంది. చింతపల్లి ఎస్సై సతీష్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం........నల్గొండ జిల్లా చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన పుల్కరం వెంకటేశ్వర్లు(50) స్కూటీపై యాచారంకు వెళ్లి చింతపల్లికీ వస్తుండగా కుర్మేడ్ గేట్ వద్దకు రాగానే హర్షిత అనే మహిళ కారులో ఎదురుగా వస్తున్న స్కూటీకి బలంగా ఢీకొట్టింది. ఈ ఘట నలో వెంకటేశ్వర్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతుడి భార్య భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు

**అతివేగమే మృతికీ కారణం :** అతివేగంతో హర్షిత కారును నడుపుకుంటూ రావడం వల్ల వ్యక్తి బలైపోయారు. దీంతో పాటు హైవేపై ప్రమాదనివారణకు సంబంధించిన సూచికలు బోర్డులు ఏర్పాటు చేయలేదు. స్పీడ్‌బ్రేకర్స్ లేకపోవడం వల్ల ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోవడం జరుగుతోంది.

# సాగునీటి దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

### – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్,జూన్6,మనంన్యూస్:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు పట్టణంలోని ముత్యాలమ్మ దేవాలయం మినీ ట్యాంక్‌బండ్ చెరువు వద్ద నీటిపారుదల శాఖ ఆద్వర్యంలో నిర్వహించనున్న సాగునీటి దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కే సీఆర్ నేతృత్వంలో సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతులకు రెండు పంటలకు సరిపడ సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువు ఆధునీకరణ, చెక్‌డ్యాం, లిఫ్ట్ ఎత్తిపోతల నిర్మాణం ద్వారా చివరి ఆయకట్టు భూములకు సాగునీరు, సాగర్‌కాల్వు ఆధునీకరణ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతూ సాగునీటి ఆధునీకరణ పనులను కోట్లాది రూపాయలతో చేపట్టిందన్నారు. నేడు జరగనున్న సాగునీటి దినోత్సవ వేడుకల్లో ప్రజాప్రతినిదులు, మున్సిపల్ చైర్మన్‌లు, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అన్ని శాఖల అధికారులు, ఇరిగేషన్ అధికారులు, రైతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# డెక్కన్‌సిమెంట్స్‌లో పర్యావరణ దినోత్సవ వేడుకలు



**పాలకీడు,జూన్6,మనంన్యూస్:** మండల కేంద్రంలోని డెక్కన్ సిమెంట్స్ పరిశ్రమ కర్మాగారంలో మంగళవారం పర్యావరణ దినోత్సవ ఉత్సవాలను సంస్థ వైస్‌చైర్మన్ యన్. శ్రీనివాస్‌రాజు, సీజీఎం. నాగమల్లేశ్వర్‌రావు, మైనస్ జీఎం. కళ్యాణచక్రవర్తిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ వైస్‌చైర్మన్ శ్రీనివాస్‌రాజు మాట్లాడుతూ.... 2023సంవత్సరం పర్యావరణ నినాదం అయిన జీరో ప్లాస్టిక్ పొల్యూషన్ గురించి వివరిస్తూ ప్లాస్టిక్ కాలుష్యం వలన కలిగే నష్టాలు, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పిఎస్‌రావు, మస్తాన్, నర్సింహరెడ్డి, ప్రవీణ్‌కుమార్, కేవిఎల్. నర్సింహరావు, జగన్‌మోహన్, కృష్ణంరాజు, గోపాలకృష్ణ, సురేష్‌కుమార్, శ్రీరుపతిరావు, సివిల్ శ్రీనాథ్, రమేష్, రమణ, వెంకటేశ్వర్లు, గని సిబ్బంది పాల్గొన్నారు.

# 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక భవనాలను' నిర్మించాలి

**చిట్యాల, జూన్ 6(మనం న్యూస్):** ప్రతి గౌడ కాలనీలో 'సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక భవనాలను ఏర్పాటు చేసి, అందులో గ్రంధాలయాలను, సాఫ్ట్వేర్ కంప్యూటర్లను ఏర్పాటు చేసి, గౌడన్నలకు ప్రపంచవ్యాప్తంగా వెళ్ళి రాగలిగిన సామాజిక చైతన్యం తెచ్చే విధంగా ప్రభుత్వాలు గౌడ భవనాలను తీర్చి దిద్దడానికి కావలసిన నిధులను కేటాయించి వాటిని సత్వరం నిర్మించాలని, నకిరేకల్ నియోజకవర్గంలో ముఖ్యమైన పట్టణమైన చిట్యాలలో హైదరాబాద్ – హుసేన్ సాగర్ తీరంలో ఏర్పాటు చేసిన కల్లు శీతల పానీయమైన 'నీరా కేఫ్' నిర్మాణానికి 25 కోట్ల రూ. కేటాయించి నిర్మింప చేసి, స్థానిక గీత కార్మికులకు లాభసాటి ఉపాధిని ఏర్పాటు చేయాలని ' ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకట్ స్వామి అన్నారు. చిట్యాలలోని భువనగిరి మెయిన్ రోడ్డులోని పార్టీ ఆఫీస్ లో 'సిగ స్వామి గౌడ్' అధ్యక్షతన గౌడ్, గీతన్నల సమావేశం జరిగింది. ఇందులో క్రింది తీర్మానా లను చర్చించి, ఏక గ్రీవంగా ఆమోదించారు.

1) ప్రతి గౌడ్ కాలనీలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్మారక భవనాలను ఏర్పాటు చేయాలి.

2) చిట్యాల పట్టణంలో కల్లు శీతల పానీయ పరిశ్రమ ఏర్పాటుకు 25 కోట్లు కేటాయించాలి.

3) చిట్యాలలో నిర్మించిన కల్లు శీతల పానీయాన్ని జాతీయ రహదారి 65 పై 'నీరా కేఫ్' ను ఏర్పాటు చేసి, నీరాను విక్రయించి గౌడ, గీతన్నలకు ఆదాయ వనరులను సమకూర్చాలి.

4) తాటి చెట్టు పైనుండి క్రింద పడి చనిపోయిన వారికి వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాను ఇవ్వాలి.

5) రియల్ ఎస్టేట్ వ్యాపారంతో హరించి వేయబడుతున్న తాటి, ఈత వనాలను కాపాడుకోవడానికి ప్రతి గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాటి, ఈత, ఖర్జూర చెట్ల వనాన్ని పెంచి సొసైటీలకు అప్పగించాలి.

6) 50 ఏళ్ళు దాటి దరఖాస్తు చేసుకున్న ప్రతి గౌడ గీత కార్మికుడికి కొర్రీలు లేకుండా పెన్షన్ మంజూరు చేయాలి.

7) గౌడ కల్లు గీత వృత్తిదారుల సొసైటీలు ఉన్న ప్రతి గ్రామంలో సభ్యత్వాన్ని కోరిన ప్రతి వృత్తిదారుడికి వెంటనే అధికారుల పర్యవేక్షణలో సభ్యత్వం ఇవ్వాలి.

8) కేసీఆర్ ప్రభుత్వం ప్రతి వృత్తి దారుడికి లక్ష రూపాయలు ఇచ్చి ప్రోత్సహించే పథకాన్ని స్వాగతిస్తున్నాము.

9) వృత్తి కొనసాగింపుకు కేసీఆర్ ప్రభుత్వం ఇవ్వనున్న 1 లక్ష రూపాయలు చాలనందున దానిని 2 లక్షలకు పెంచాలి.

10) ఇంటి స్థలం ఉండి, ఇండ్లు లేని గౌడ్ కుటుంబాలన్నంటికీ ఇండ్లను మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి 3 లక్షలు కాకుండా 5 లక్షలు ఇవ్వాలని తీర్మానించారు.

ఈ సమావేశంలో వడ్డగోని విజయ కుమారి, కొప్పు లావణ్య, ఉయ్యాల లింగ స్వామి గౌడ్, ఉయ్యాల యాదగిరి గౌడ్, బూరుగు నరేష్ గౌడ్, మారగోని వెంకన్న గౌడ్, కూనూరు అంజయ్య గౌడ్, పల్లె శంకరయ్య గౌడ్, గోపగోని వెంకన్న గౌడ్, పబ్బు చంద్రశేఖర్ గౌడ్, పొట్లపల్లి సత్యనారాయణ గౌడ్, ఉయ్యాల ప్రసాద్ గౌడ్, గుండాల రమేష్ గౌడ్, బద్దం రమేష్ గౌడ్, మునుకుంట్ల సతీష్ గౌడ్, కల్లూరి శివ కుమార్ గౌడ్, పోలగోని సైదులు గౌడ్, పోలగోని శ్రీనివాస్ గౌడ్, పనసం మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



**హుజూర్‌నగర్,జూన్6,మనంన్యూస్:** పట్టణంలోని విష్ణు ఆసుపత్రిలో మహిళకు బీ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా మంగళవారం జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు వంశీ, పారా సాయి, శివశంకర్‌లకు తెలుపగా తక్షణమే స్పందిచి బ్లెడ్‌డోనర్ యరగాని విశ్వనాథ్‌తో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి బీ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. జనచైతన్య ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు విశ్వనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ వ్యవస్థాపకులు పినపారాళ్ళ వంశీ మాట్లాడుతూ... రక్తదానం ప్రాణదానంతో సమానామని, ప్రతివ్యక్తి సంవత్సరానికి 3సార్లు రక్తదానం చేయవచ్చు అన్నారు. రక్తం అవసరం ఉన్న వారికి జనచైతన్య బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

# కులవృత్తి దారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### – ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

**హుజూర్‌నగర్,జూన్6,మనంన్యూస్:** కులవృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా రాష్ట్రంలో కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక, నాయిబ్రహ్మణ, కుమ్మరి, కమ్మరి వృత్తిదారులను ఆదుకునే లక్ష్యంతో ప్రభుత్వం రూ. లక్ష రూపాయల ఆర్థికసాయం అందిస్తుందని ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకునేందుకు అర్హులైన వారు కుల ఆదాయ, ఆధార్‌కార్డు, తెల్లరేషన్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్‌ఫోటో, దృవీకరణ పత్రాలు తీసుకుని మీసేవ కేంద్రంలో అన్లైన్ చేసుకోవాలని తెలిపారు.

# లోక్‌ఆదాలత్ సభ్యులుగా బాలకృష్ణ, నాగార్జున నియామకం





**హుజూర్‌నగర్,జూన్6, మనంన్యూస్:** ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్‌ఆదాలత్ సభ్యులుగా సీనియర్ న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున్‌లను నియమిస్తూ మంగళవారం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా లోక్‌ఆదాలత్ సభ్యులుగా నియమించబడ కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జునుల మాట్లాడుతూ... రాజీ పడదగిన అన్ని క్రిమినల్, సివిల్, బ్యాంక్, కుటుంబ వివాదం, ప్రీ లిటిగేషన్, చెక్‌బౌన్స్ కేసులు ఈ లోకోఆదాలత్ ద్వారా సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జాతీయ లోక్‌ఆదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయేందుకు న్యాయవాదులు, పోలీసు సిబ్బంది సహకరించాలని కోరారు.

# పిల్లలను చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి



**మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) :** పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకోవడం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఛ్చిట్ఛ్.ఃజీఛి.జీ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే పిల్లలను దత్తత తీసుకోవచ్చును అని మహిళా శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా బాలల పరిరక్షణ విభాగం కవిత దాచారం లో దత్తతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృత్వం ఒక వరం అందుకు దత్తత మరో మార్గం అని , పిల్లలు లేని దంపతులు దత్తత కోసం దరఖాస్తు ఎలా చేసుకోవాలో దత్తత ప్రక్రియ కోసం వారికీ కావలిసిన సాధారణ దృవీకరణ పత్రాలు అయిన ఆధార్ కార్డ్ ,పాన్ కార్డ్, జనన ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ మరియు, వివాహ నమోదు ధ్రువీకరణ మొదలగు ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎవరు అక్రమ దత్తత కు పాలుపడొద్దని ప్రతీ ఒక్కరు చట్టబదంగా దత్తత తిసుకోవాలని ప్రస్తుతం దత్తత అందరికి అందుబాటులో ఉండే విదంగా సులభతరం గా ఉందని తెలియచేసారు పిల్లలు లేని దంపతులు పిల్లల కోసం చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడవద్దని దత్తత పేరుతో పిల్లలను అమ్మడం కొనడం చట్టరీత్య నేరమని, పిల్లలు లేని దంపతులు దత్తత ప్రక్రియ ద్వారా మాతృత్వాన్ని పొందవచ్చని తెలియజేశారు, పిల్లలు లేని దంపతులు చట్ట విరుద్ధంగా (అక్రమంగా) పిల్లలను తీసుకొని ఆ తర్వాత చట్టపరమైన సమస్యలను ఎదుర్కోవడం వల్ల ఎంతో మనోవేదనకు గురి అవుతారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి రాజ్యం, నర్మద, మరియు ఏఎన్ఎం కమ్మున్నిస ,తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతి దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి




**మేళ్లచెరువు, జూన్ 6(మనం న్యూస్) :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలోని మైహోమ్ ఫ్యాక్టరీ ఆడిటోరియంలో జరిగిన ' తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమానికి హుజూర్ నగర్ స్థానిక శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జాతీయ,అంతర్జాతీయ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టి ఎస్ ఐ పాస్ చట్టం విప్లవాత్మకమైన మార్పులను తీసుకొచ్చిందని చెప్పారు.పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతుల ప్రక్రియ అత్యంత సులభతరంగా మారిందని తెలిపారు.24 గంటల విద్యుత్, మెరుగైన శాంతి భద్రతలు, స్థిరమైన, సమర్ధవంతమైన పరిపాలన నెలకొన్నందున జాతీయ, అంతర్జాతీయ స్థాయి దిగ్గజ సంస్థలు తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నాయని వెల్లడించారు. ఐటి రంగంలో దేశంలో మన రాష్ట్రమే నెంబర్ వన్ స్థానంలో ఉంది.2013-14 లో హైదరాబాద్ ఐటి ఉత్పత్తిలు 56వేల కోట్లు మాత్రమే కానీ నేటికీ వార్షిక వృద్ధితో 2,41,275 కోట్ల రూపాయల ఎగుమతులకు తీసుకొచ్చామని తెలిపారు.ప్రస్తుతం మన రాష్ట్రంలో 9,05,715 లక్షల ఐటి ఉద్యోగులు ఉపాధిని పొందారని అన్నారు.జిల్లాలో టి ఎస్ ఐపాస్ ద్వారా 720 యూనిట్లు అనుమతులు పొంది ఉన్నాయని,వీటిలో 55 పరిశ్రమలు ఇప్పటికే ప్రోడకట్స్ ప్రారంభించాయని తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థిని ,విద్యార్థులకు ఉపాధి కల్పించాలి ఐటి ని జిల్లాల్లో విస్తరించాలని సంకల్పంతో 74 కోట్ల రూపాయల ఖిఐఊ తో నల్లగొండ జిల్లా కేంద్రంలో ఐటి టవర్ నిర్మాణం వేగంగా జరుగుతుంది. అతి త్వరలోనే ప్రారంభోత్సవం కూడా చేసుకోబోతున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అత్యుత్తమ పారిశ్రామిక గమ్యస్థానంగా తీర్చిదిద్దుటకు రూపొందించిన పథకం టి -ఐ డియా' పథకమని, ఈ పథకం ద్వారా జిల్లాలో మెగా ప్రాజెక్టులకు,వాటి అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు .మహిళ పారిశ్రామిక వేత్తలకు అదనపు ప్రోత్సాహకాలు అందించడం జరిగిందన్నారు.నల్గొండ జిల్లాలో ఇప్పటి వరకు 984 అప్లికేషన్లకు గాను 205.15 కోట్లా రాయితీలు మంజూరు చేయడం జరిగిందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఇప్పటివరకు 23777 అప్లికేషన్లకు గాను 3391.84 కోట్లా రాయితీలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల మరియు దివ్యంగుల సమగ్రా అభివృద్ధి కోసం రూపొందిన పథకం టి- ప్రైడ్ పథకమని,తెలంగాణ రాష్ట్రంలో టి ప్రైడ్ పథకం ద్వారా ఇప్పటివరకు 61120 అప్లికేషన్ లకు గాను 2781.26 కోట్ల రాయితీలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇండస్ట్రియల్ ,ఐటి శాఖ మంత్రివర్యులు కేటీఆర్ గారి కృషితో తెలంగాణ రాష్ట్రం ఐటి హబ్ గా ,ఇండస్ట్రియల్ హబ్ గా మారిందని ఆయన చెప్పారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర సర్కార్ కి సహకరించకుండా ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఆయన తెలిపారు. అనంతరం మేళ్లచేరువు మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సిద్ధాంతి కొంకపాక రాధ కృష్ణ శర్మ గారు అనారోగ్యంతో చికిత్స చేయించుకుని సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయగా, మంజూరైన రెండు లక్షల రూపాయలలో గల విలువ గల చెక్కును అందజేశారు వివిధ పరిశ్రమ యాజమాన్యం పాల్గొన్నారు

# కర్నాటి శ్రీనివాస్ కు ఉత్తమ చేనేత కార్మికుడి అవార్డు



**చండూర్, జూన్ 6(మనం న్యూస్):** చండూరు కు చెందిన కర్నాటి శ్రీనివాసులు జిల్లా ఉత్తమ చేనేత కార్మికుడిగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నల్గొండలో నిర్వహించిన పారిశ్రామిక ప్రగతి ఉత్సవాల్లో భాగంగా అవార్డును ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీందర్ నాయక్, నోముల భగత్ , అధికారులు కలిసి అవార్డును ఆయనకు అందజేయడం జరిగింది. చేనేత కార్మికుడిగా రాణిస్తూ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నందుకు గాను ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేశారు. తనకు అవార్డు రావడం పట్ల చాలా సంతోషంగా ఉందని తనపై మరింత బాధ్యత పెరిగిందని కార్మికుల కు ప్రభుత్వ పథకాలను చేరవేయడంతో పాటు కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా కర్నాటి శ్రీనివాసులు వెల్లడించారు. ఈయన చేనేత కార్మికుడే కాకుండా చేనేత సహకార సంఘానికి రెండు పర్యాయాలు డైరెక్టర్ గా సేవలందించి మూడో పర్యాయం ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అవార్డుకు రావటం పట్ల స్థానికులు పలువురు అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ అంబులెన్స్ వద్దు- ప్రైవేట్ అంబులెన్స్ ముద్దు

**నాగార్జునసాగర్ జూన్ 6 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ అంబులెన్స్ ప్రభుత్వ దావఖాణాల వద్ద నిత్యం ప్రాణహానితో ఇబ్బంది పడుతున్న వారికి తక్షణమే స్పందించి దగ్గరలో ఉన్నటువంటి మెరుగైన వైద్య సేవల కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి చేరవేయడానికి అంబులెన్సులు ఏర్పాటు చేసి ఉన్నారు. అటువంటి వైద్య సేవలు అందించి అంబులె న్సులను వదిలి నేడు ప్రైవేట్ అంబులెన్స్లవైపు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ దవాఖానాలో పని చేస్తున్నటువంటి 4వ తరగతి ఉద్యోగులు విజిటింగ్ కార్డులు జేబులో పెట్టుకొని అత్యవసర పరిస్థితిలో ఇబ్బంది పడుతున్న వారి దగ్గరికి వెళ్లి కార్డులు చూపించి ప్రైవేట్ అంబులెన్స్ వైపు మొగ్గు చూపుటకు కారణం అవుతున్నారు. దీని వలన ప్రజలు మోసపోతున్నారు అనే విషయం అత్యవసర పరిస్థితి దాటవేసిన తర్వాత అర్థమవుతుంది. ప్రైవేట్ అంబులెన్స్లకు సరైన ఫిట్నెస్ లేకుండానే వేగంగా వెళుతూ అనుకోని పరిస్థితులు ఏమైనా జరిగితే, మూలిగే నక్క పైన తాటిక పడినట్టు అవుతుంది. అనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి అత్యవసర పరిస్థితి అనే మత్తులో ఉన్న వ్యక్తికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయం పైన కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సి ఎం ఓ మరియు ఆర్టీవో అధికారులు స్పందించి ప్రజలకు మేలు చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.




# నిరంతరాయంగా నీటి సరఫరా

**– పెండింగ్ బిల్లుల ను చెల్లించాలి – మోటర్లు పెడితే చర్యలు**
**– మున్సిపల్ కమిషనర్ కె.వి రవాణాచారి**



**నల్గొండ, జూన్ 6( మనం ప్రతినిధి) :** నల్లగొండ పట్టణంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎలాంటి అవరోధాలు, లీకేజ్ ల సమస్య లేకుండా నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణాచారి తెలిపారు. మంగళవారం వాటర్ సప్లై ఇంజనీర్లు, ఫిట్టర్లతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో నీటి సమస్య ప్రధానంగా ఉంటుందని వేసవి పూర్తికావస్తున్న నేటికి కూడా ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా నీటి సరఫరాను చేస్తున్నట్టు పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో కూడా ఎక్కడ లీకేజీ సమస్యలు రాకుండా, ప్రజలు అంటు రోగాల బారిన పడకుండా సిబ్బంది నీటిని సరఫరా చేయాలని సూచించారు. సెలవుల్లో ఉన్న సిబ్బంది స్థానంలో మరొకరికి విధులను అప్పగించి నీటి సరఫరా కొనసాగే విధంగా చూడాలని ఆదేశించారు. నీరు ప్రకృతి సంపదని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని.. నీటిని వాడిన అనంతరం నల్లాలను కట్టివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న నల్ల బిల్లు లను వెంటనే చెల్లించాలని కోరారు. నల్ల కనెక్షన్ కట్ చేస్తే రీ కరెక్షన్ కు అధిక మొత్తంలో చార్జీలు ఉంటాయని ఇది గమనించి నడుచుకోవాలని పేర్కొన్నారు. నల్లాలకు మోటార్లను బిగించరాదని మోటార్ లు బిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పట్టు వస్త్రాల సమర్పణ



**భువనగిరి, జూన్ 6 (మనం న్యూస్):** శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వల్లి దేవసేన సమేత మూలవిరాట్లకు మంగళవారం ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి గంధం, విభూది, పసుపు, కుంకుమ మరియు తేనె నెయ్యి, పంచదార, ఆవుపాలతో అభిషేకాలు చేయడం జరిగింది. భక్తులకు ప్రసాద వితరణ చేయడం జరిగింది. పట్టు వస్త్రాలు దాతలుగా పోచంపల్లి వాస్తవ్యులు కొత్త పెల్లి సంధ్యారాణి లక్ష్మయ్య కుమారుడు దిలీప్ కోడలు సాయి భాను, జూలూరు వాస్తవ్యులు పద్మ అశోక్ రాజేశ్వరి దంపతులు దాతలుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, చీకటి మల్ల రాములు, ఆకుల రమేష్, లెంకలపల్లి శ్రీధర్, ఎం కోజి ఉపేష్, ధనంజయ, జగన్మోహన్ రెడ్డి, పిట్టల మురళి, మరియు మహిళా భక్తురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకుల చేరిక



**ఆత్మకూరు(ఎం), జూన్ 6 (మనం న్యూస్):** టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల ఐలయ్య సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై మంగళవారం వారి జన్మ దినోత్సవం సందర్భంగా వారి స్వగృహంలో ఆత్మకూరు మండల టౌన్ నుండి టీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పిన్నింటి మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పాశం అనంత రెడ్డి, సీనియర్ నాయకులు పాశం మల్లా రెడ్డి, ఎలిమినేటి శ్రీధర్ రెడ్డి, పట్టణ కేంద్రానికి చెందిన వివిధ పార్టీల యువజన నాయకులు కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

# రాజకీయ లబ్ధి కోసమే ఎంపీ ఉత్తం చిల్లర రాజకీయాలు..

## ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి



**కోదాడ,జూన్ 06 (మనం న్యూస్) :** రాజకీయ లబ్ది కోసమే ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని కోదాడ ఎంపిపి చింత కవిత రాధరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం కోదాడ మండల పరిధిలోని గుడి బండ లో ఆమే నివాసం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.గుడిబండ లో దళిత బందు పథకం లో అవినీతి జరిగిందని ఎంపీ ఉత్తమ్ చేసిన ఆరోపణలను ఆమే ఖండించారు.దళిత బంధు బాధితులకు డబ్బులు ఇచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేసారని మండి పడ్డారు.మీడియా ముందు వారు చెప్పినవన్నీ అవస్థవాలు అన్నారు.గతం లో ఇసుక,మద్యం మాఫియా,కోదాడ లో క్లబ్ లు నడిపింది ఎంపీ ఉత్తమ్ కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో చేసిన అవినీతి అంత ఇంత కాదని దుయ్యబట్టారు. క్లబ్ లు నడిపిన వ్యక్తి ఉత్తమ్ కుమార్ రెడ్డి కదా అన్ని ప్రశ్నించారు.దళిత బంధులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వ్యక్తులు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటా అని సవాలు విసిరారు. స్థానిక కాంగ్రేస్ నాయకులు రాజకీయంగా ఎదుర్కొలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. వీరికి మద్దతుగా నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి చరిత్ర హిణుడీల వ్యవహరిస్తున్నాడని ఎద్దేవాచేశారు. సొంత భార్య కు టికెట్ ఇప్పించలేని ఉత్తమ్ నియోజకవర్గం గురించి మాట్లాడం సిగ్గు చేటన్నారు.ఇటువంటి చిల్లర రాజకీయాలు మనుకోక పోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మొహమ్మద్ సలీం,నాగ శేషు,ఉదర బాబు,పోయిలపొంగు బిక్షం,అంబేద్కర్,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బ్రిజ్ భూషణ్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి

## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ



**మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) :** మహిళ రేజర్లను లైంగికంగా వేధింపులకు గురిచేసిన, బీజేపీ ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోత్కూరు టౌన్, సుందరయ్య కాలనీలో జరిగిన మహిళ సంఘం సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా, ఎంపీ బ్రీజ్ భూషణ్ చరణ్ సింగ్ ను భారత రేంజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి, మరియు ఎంపీ బాధ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, మహిళ రేజర్ల పై, లైంగిక వేధింపులకు పాల్పడటం క్రూరత్వం అన్నారు. ఎప్ ఐ ఆర్ ఆధారంగా అరెస్ట్ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశ ఔన్నత్యాన్ని, గొప్ప తనాన్ని, ప్రపంచానికి చాటి చెప్పే, క్రీడాకారులను, ఎంతో గొప్పగా గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి జరిగిన అవమానానికి గత నెల రోజులుగా, మహిళ రేజర్లు పోరాటం చేస్తూ, దేశం కోసం అహర్నిశలు శ్రమించి, సాధించిన, పథకాలను గంగా నదిలో పడవేసెందుకు మహిళ యోదులు పూనుకున్నా, మోడీ సర్కార్, స్పందించక పోవడం దారుణమని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి, బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను భారత రేజింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుండి, ఎంపీ బాధ్యతల నుండి తప్పించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా యోధుల పోరాటానికి మద్దతుగా, సామాజిక సంస్థలు, మహిళా సంఘాలు, మానవ హక్కుల సంస్థలు, విద్యార్థులు, యువత ముఖ్యంగా అన్ని వర్గాల మహిళలు, ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరి అంజమ్మ, గుండు లక్ష్మి, అలువెల, శోభ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డీస్ లాబ్స్ మిర్యాలగూడ సంస్థకు సిఎస్ ఆర్ ఉత్తమ పురస్కార అవార్డు

**నల్లగొండ, జూన్ 6 (మనం న్యూస్):** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పారిశ్రామిక ప్రగతి కార్యక్రమము సందర్భంగా నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీందర్ నాయక్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి లు డాక్టర్. రెడ్డీస్ లాబ్స్, మిర్యాలగూడ సంస్థ సి ఎస్ ఆర్ ఉత్తమ పురస్కార అవార్డును సంస్థ సైట్ హేడ్ కృష్ణా రావు కు అందజేసి సాల్వలతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ గా మార్చే దిశగా అభివృద్ధి చేస్తున్న కార్యక్రమంలో రెడ్డీస్ ల్యాబ్ సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం అవార్డు గ్రహీత ఎమ్మెల్యేలకు జిల్లా కలెక్టర్ కు అ భి న ం ద న లు



తెలియజేశారు.ఈకార్యక్రవంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, సంస్థ నిర్వాహకులు లైసన్ హేడ్ శరత్ చంద్ర రెడ్డి, హెచ్ఆర్ హెడ్ నారాయణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్



**మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ 2 వ వార్డ్ జంగాల కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన కడమంచి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబానికి మంగళవారం మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ దాతలు ఆపన్న హస్తం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వాట్సాప్ గ్రూప్ సభ్యులు, దాతలు అందించిన రూ. 23,716 ల చెక్కును మృతుడి భార్యకు కౌన్సిలర్ కారుపోతుల శిరీష శ్రీనివాస్ స్వయంగా అందజేశారు నిరుపేద కుటుంబాలకు వాట్సప్ గ్రూప్ ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు దబ్బేటి సోంబాబు, గంధం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, కోమటి మచ్చగిరి ,మర్రి అనిల్ కుమార్ ,గాదే వెంకటేశ్వర్లు, ఇండ్ల రాంప్రసాద్, మినీ బ్యాంకు రమేష్, కోమటి జనార్ధన్ ,జంగ నర్సయ్య, పుల్కరపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ అందజేత



**మోత్కూర్, జూన్ 6(మనం న్యూస్) :** మోత్కూర్ మండలం పాలడుగు గ్రామానికి చెందిన దాతలు క్రీ శే లు కందికట్ల. రామచంద్రయ్య బులక్ష్మమ్మ, జ్ఞాపకార్ధం గా. వారి, కుమారులు. కందికట్ల వీరాస్వామి, వెంకటేష్, గణేష్, నరేష్, మనుమరాండ్లు గ్రామ ప్రజలు ఉపయోగర్ధం 50000రూపాయల విలువగల బాడీ ఫ్రీజర్ ను మంగళవారం పంచాయతీకి అందజేశారు వీరి కుటుంబానికి గ్రామ సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, గ్రామ పెద్దలు,వార్డ్ మెంబర్లు ,గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## రైతులకు రుణమాఫీ చేయాలి



**గరిడేపల్లి,జూన్6,మనంన్యూస్:**

మండల కేంద్రంలో మంగళవారం సీపీఐ ముఖ్యనాయకులతో జరిగిన సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు హజరై మాట్లాడుతూ... పంటకాలం ముందుకు జరపాలని పిలుపునివ్వడం అందులో ఒకటని ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని ప్రాజెక్టల నుండి నీటిని విడుదల చేసి రైతులకు పంట అమ్ముకునే సమయంలో ఇబ్బంది పడకుండా చూడాలని, రైతురుణ మాజీకి వెంటనే నిధులను విడుదల చేసి రైతులను ఋణ విముక్తులను చేయాలని ప్రభుత్వాని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల కార్యవర్గసభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.